నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి డివిజన్ పరిధి లోని ఐడీపీఎల్ 33/11కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత కారణంగా పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని సీడీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. బాలానగర్ ఓబ్లం, టిబికాన్, ఫతేనగర్ వాల్మీకినగర్ భగత్‌సింగ్‌నగర్, శివ శంకర్‌నగర్ కాలనీ, ఎల్‌బీఎస్‌నగర్, శ్రీ వెంకటేశ్వర కో ఆపరేటివ్ సొసైటీలో పలు ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 45, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 2, బీన్స్ 50, క్యారెట్ 55, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 75, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 45, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 50, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అజయ్‌కు సత్కారం



అజయ్‌ను సన్మానిస్తున్న ఎస్కే సత్తార్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సజ్జ అజయ్‌ను ఆదివారం కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్ వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు ఎస్కే సత్తార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసే వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి కమ్యూనిటీలో ఆర్థికంగా వెనుబడిన వారు ఉంటారని, వారికి సంక్షేమ పథకాలు, ఆర్థిక చేయూత, విద్య, ఉపాధి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయనను పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కట్టా నరసింగరావు, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, యంపరాల సాంబశివరావు, కొల్లూరి శ్రీనివాస్, జాస్తి రమాదేవి, ముప్పాళ్ల సాంబశివరావు, కుర్రా గౌరీ శంకర్, గుణుపూరి కామేశ్వరరావు, గోనెల దొరబాబు, వడ్లమూడి శ్రీనివాసరావు, పవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గాయత్రీనగర్ వాసులు

అల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమూరి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. సున్నం చెరవు సమీపంలోని రాక్ గార్డెన్ పార్కులో వెస్టిన్ హాస్పిటల్స్ వారు నిర్వహించిన శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించిందని, డయాబెటీస్, హైపర్‌టెన్షన్(బీపీ) వంటి పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ డా.మనోచరణ్ మాట్లాడుతూ.. వయసు మీదపడిన వారు క్రమం తప్పకుండా ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఇందిరానగర్‌లో అడహాక్ కమిటీ నియామకం

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఇందిరానగర్‌లో బస్తీ సంక్షేమ సంఘం కమిటీ రద్దయిన విషయం తెలిసిందే. కొత్త కమిటీ ఎన్నిక జరిగే వరకు అడహాక్ కమిటీని నియమించి, గుడిసెవాసుల వివరాలపై నివేదిక అందజేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు ఆదేశించారు. దీంతో 12 మందితో కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా అత్తికారి మల్లేష్, జనరల్ సెక్రెటరీగా సురేందర్, కోశాధికారిగా చక్రి, 9 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నియమితులయ్యారు.

అభిమానులకు అండగా ఉంటా

● బీజేపీ నేత రాజేశ్వర్‌రావు



కుమార్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న రాజేశ్వర్‌రావు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా తన అభిమానులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని కూకట్‌పల్లికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎస్.కుమార్ అనారోగ్యానికి గురికావడంతో ఆదివారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుమార్ కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. నాలుగు నెలలకు సరిపడా వైద్యం, మందులకు అయ్యే ఖర్చుకు ఆర్థిక సాయం చేశారు.

బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఇందిరానగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న బెల్టుషాపుపై పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న రవీందర్‌గౌడ్ (50) ఇంట్లో సోదాలు నిర్వహించి 3.6 లీటర్ల మద్యం, రూ.3,500 నగదు, స్కానర్‌ను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశారు. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో చిన్నారులకు పోలియో నివారణ మందు వేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీలో పోలియో నివారణ మందు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్‌రావు

నిండు జీవితానికి రెండు చుక్కలు

● పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన

● చిన్నారులకు చుక్కల మందు వేసిన వైద్య సిబ్బంది

హైదర్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ బాధ్యతగా తీసుకుని ఐదేళ్ల లోపు వయసున్న వారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో అనిల్‌రెడ్డి, పోశెట్టిగౌడ్, సత్తయ్య, డాక్టర్ మౌనిక, సుజీలీలా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రిక్షాపుల్లర్స్ కాలనీలో..

వివేకానందనర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల, వెంకటేశ్వర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్‌రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, లింగయ్య, భాస్కర్, దొరపల్లి పరశురాములు, రమేష్, గోపి, దుర్గారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరనగర్ బస్తీలో..

వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎన్.వంశీరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆల్విన్‌కాలనీ దవాఖానాలో మేడ్చల్ జిల్లా పోలియో చుక్కల ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ పలు సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలానగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షాలినితో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు చోట్ల ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, శివాజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. వివేకానందనగర్(అల్లాపూర్) కమ్యూనిటీహాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాసరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి క్యాంపును ప్రారంభించారు.



ఓల్డుబోయినపల్లి యూపీహెచ్‌సీలో చుక్కల మందు వేస్తున్న సిబ్బంది



హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్ వద్ద చుక్కల మందు వేస్తున్న వైద్య సిబ్బంది

బాలానగర్ పీహెచ్‌సీ పరిధిలో..

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆదివారం బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియోకు విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలలో తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు క్యూ కట్టారు. బాలానగర్, కూకట్‌పల్లి మండలాల పరిధిలో ఉన్న 13 సబ్ సెంటర్లలో 116 పోలియో కేంద్రాలు, 2 ట్రాన్సిస్ట్ కేంద్రాలు(జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీకాలనీ మెట్రో స్టేషన్‌వద్ద) అధికారులు ఏర్పాటు చేసి ఆదివారం 47,235 మంది చిన్నారులకు మందు వేసినట్లు ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ షాలిని తెలిపారు.



నర్సాపూర్ చౌరస్తా బస్టాపు వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న డా.సుమిత్ర



ఆల్విన్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న బాలానగర్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.శాలిని



వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎన్.వంశీరెడ్డి



ఆల్విన్‌కాలనీ దవాఖానాలో చుక్కల మందు వేస్తున్న మేడ్చల్ జిల్లా చుక్కల మందు ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ



చిన్నారికి చుక్కల మందు వేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాసరావు



మూసాపేట పీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో నివారణ మందు వేస్తున్న వైద్య సిబ్బంది, డాక్టర్ సంధ్య



మూసాపేటలో చుక్కల మందు వేస్తున్న కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకుడు తూము వేణు

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



అడ్డగుట్ట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తుకారాంగేట్ పోలీసుల వివరాల ప్రకారం అడ్డగుట్ట తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా జయప్రకాశ్‌నగర్‌కు చెందిన కర్నాకర్(59) ఆదివారం ఉదయం మహేంద్రాహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారువచ్చి అతడిని వైద్యం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బీజేపీలో పలువురి చేరిక

గచ్చిబౌలి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ రోజురోజుకు బలపడుతుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం పలువురు యువకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు బీజేపీలో చేరారు. వారికి రవికుమార్‌యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొండాపూర్ మసీద్‌బండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువరు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్లేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారంలో మందడి పాల్గొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కె.పల్లవి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ్‌నగర్ ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ క్లస్టర్ ఏర్పాటుకు పునాది



ఎంపీ, ఎమ్మెల్యేలతో అసోసియేషన్ సభ్యులు(ఫైల్)

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్ర జ్యోతి): ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ కోసం తలపెట్టిన క్లస్టర్ ఏర్పాటుకు పునాది పడిందని గీతానగర్, నవజీవన్ నగర్ మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేసన్ అధ్యక్షుడు కే.ఉపేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్‌లో 200 మంది సభ్యులు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. అసోసియేషన్ తరుపున మేడ్చల్ రావల్‌కోల్ గ్రామంలోని 44 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం ఎంఎస్‌ఎంఈ సీడీపీ(క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) స్కీం ద్వారా సెంట్రల్ నుంచి రూ.7 కోట్లు, స్టేట్ నుంచి రూ.2.5 కోట్లు, అసోసియేషన్ నుంచి రూ.50 లక్షలు టీజీఐఐసీలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. టీజీఐఐసీ ద్వారా టెంటర్లు వేసి పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. అందులో భాగంగా భాగంగా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను పూర్తి చేసి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రి మల్లా రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ క్లస్టర్ ఏర్పాటుపై ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంతృప్తిని వ్యక్తం చేసి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.



సొసైటీలో పర్యటిస్తున్న కార్పొరేటర్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని బస్తీలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు సమాచారం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. ఆదివారం ఉదయం దుబైగేట్ వైష్ణవి మాత టెంపుల్ సమీపంలో ఉన్న వైశ్యా బ్యాంక్ ఎంప్లాయీస్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. సొసైటీలో ఉన్న పార్కులో మౌలిక వసతులు లేవని, పార్కును అభివృద్ధి చేయాలని సొసైటీ సభ్యులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

హాస్టల్ పెంట్ హౌస్‌పై పేకాట.. ఏడుగురి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి లక్ష్మీ హాస్టల్ పెంట్ హౌస్‌పై పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీసీపీ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు పర్యవేక్షణలో డీఐ కొండల్‌రావు, ఎస్సై రవీందర్‌రెడ్డి, పీసీలు కృష్ణ, నాగార్జునరెడ్డి, అజాం శనివారం రాత్రి 10 గంటల సమయంలో లక్ష్మీ హాస్టల్‌పై దాడి చేశారు. పేకాట ఆడుతున్నట్టు గుర్తించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.97,530, ఏడు ఫోన్లు, 52 కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారంతా ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే భద్రతా సిబ్బంది, వాచ్‌మెన్‌లు అని పోలీసులు పేర్కొన్నారు. గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పాండురంగస్వామి పల్లకీ సేవ



పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పాండురంగ స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పాండురంగనాథుడి పల్లకి సేవలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాండురంగస్వామి భజనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని నిర్వహకులను అభినందించారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరాధ్యదైవంగా పేరుగాంచిన పాండురంగనాథస్వామి వేడుకలు జరపడంపై హర్షం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

నేడు బీహెచ్ఈఎల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ఖైల్‌కాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యవతకు ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సోమవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత తెలిపారు. డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ గ్రో సంస్థ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణలో నిర్వహిస్తున్న మేళాకు అర్హత ఉన్నవాళ్లు రావొచ్చన్నారు. ఇంటర్, ఆపై విద్యార్హత ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్

బీజేపీలో పలువురి చేరిక

గచ్చిబౌలి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ రోజురోజుకు బలపడుతుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం పలువురు యువకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు బీజేపీలో చేరారు. వారికి రవికుమార్‌యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొండాపూర్ మసీద్‌బండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువరు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్లేశ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రరావుతో మిత్రహిల్స్ కాలనీ వాసులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మిత్రహిల్స్ కాలనీ వాసులు

హైదర్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మిత్రహిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి నాయకత్వంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ మొత్తం బీజేపీ వెంట నడుస్తుందని మిత్రహిల్స్ కాలనీ బృందం సీతారామరాజు బాలాజీ తెలిపారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటుతుందన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతీ యువకుడు బీజేపీ వైపు చూస్తున్నాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, రమేష్, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఎన్టీఆర్‌నగర్‌లో గ్యార్మీ షరీఫ్

హైదర్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో ముస్లింల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఫారూఖ్, ఖలీమ్, బషీర్, మహేష్, సాయి, సందీప్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో నిహారిక సందడి..



కొండాపూర్‌లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో సినీ నటి నిహారిక పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను చూసేందుకు తరలివచ్చారు. పలువురు సెల్ఫీలు దిగారు.

- గచ్చిబౌలి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి)

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

అడ్డగుట్ట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తుకారాంగేట్ పోలీసుల వివరాల ప్రకారం అడ్డగుట్ట తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా జయప్రకాశ్‌నగర్‌కు చెందిన కర్నాకర్(59) ఆదివారం ఉదయం మహేంద్రాహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారువచ్చి అతడిని వైద్యం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

హాస్టల్ పెంట్ హౌస్‌పై పేకాట.. ఏడుగురి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి లక్ష్మీ హాస్టల్ పెంట్ హౌస్‌పై పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీసీపీ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు పర్యవేక్షణలో డీఐ కొండల్‌రావు, ఎస్సై రవీందర్‌రెడ్డి, పీసీలు కృష్ణ, నాగార్జునరెడ్డి, అజాం శనివారం రాత్రి 10 గంటల సమయంలో లక్ష్మీ హాస్టల్‌పై దాడి చేశారు. పేకాట ఆడుతున్నట్టు గుర్తించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.97,530, ఏడు ఫోన్లు, 52 కార్డ్సును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారంతా ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే భద్రతా సిబ్బంది, వాచ్‌మెన్‌లు అని పోలీసులు పేర్కొన్నారు. గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఇందిరానగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న బెల్టుషాపుపై పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న రవీందర్‌గౌడ్ (50) ఇంట్లో సోదాలు నిర్వహించి 3.6 లీటర్ల మద్యం, రూ.3,500 నగదు, స్కానర్‌ను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశారు. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలో బస్తీ దవాఖానాలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో చిన్నారులకు పోలియో నివారణ మందు వేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

నిండు జీవితానికి రెండు చుక్కలు

- పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన
- చిన్నారులకు చుక్కల మందు వేసిన వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు

ఖైల్‌కాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలియో వ్యాధిపై విస్తృత ప్రచారాలు, వ్యాధి పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినప్పుడే దానిని సమూలంగా నిర్మూలించగలమని భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని ఎంఐకాలనీ, ఎల్ఐజీకాలనీ, విద్యుత్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆమె అన్నారు.

బీహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో..

బీహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల ప్రత్యేక కేంద్రంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో చిన్నారులకు చుక్కల మందులు వేశారు. పోలియో వ్యాక్సినేషన్ కేంద్రం ఏర్పాటుపై గతవారం రోజులుగా భెల్ ఆసుపత్రి వైద్యాధికారులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడంతో ఆదివారం ఏర్పాటు చేసిన కేంద్రానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.

గోపన్‌పల్లిలో..

రాయదుర్గం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రెండు పోలియో చుక్కలతో చిన్నారులకు బంగారు భవిష్యత్ ఇవ్వాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలోని బస్తీ దవాఖానాలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



గచ్చిబౌలిలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్‌కుమార్‌గౌడ్



శ్రీరామ్‌నగర్ కాలనీలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న చాంద్‌పాషా

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు చుక్కల మందు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు హనుమంత్‌నాయక్, సుమన్, రంగస్వామిముదిరాజ్, అంగన్‌వాడీ టీచర్ రాధిక, నర్సింగ్ ఆఫీసర్ వేరోనికా, ఆశా వర్కర్ లత పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో..

గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు భరత్‌కుమార్‌గౌడ్ ఆదివారం గచ్చిబౌలిలో చిన్నారులకు చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో నాయకులు సతీస్‌కుమార్, రవీందర్, వినోద్‌కుమార్, సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ కాలనీలో..

గచ్చిబౌలి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చాంద్‌పాషా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బలామ్‌యాదవ్, వెంకటేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండలో..

హైదర్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ బాధ్యతగా తీసుకుని ఐదేళ్ల లోపు వయసున్న వారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో అనిల్‌రెడ్డి, పోశెట్టిగౌడ్, సత్తయ్య, డాక్టర్ మౌనిక, సుజీలీలా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రిక్షాపుల్లర్స్ కాలనీలో..

వివేకానందనగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల, వెంకటేశ్వర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్‌రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, లింగయ్య, భాస్కర్, దొరపల్లి పరశురాములు, రమేష్, గోపి, దుర్గారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరనగర్ బస్తీలో..

వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎస్.వంశీరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆల్విన్‌కాలనీ దవాఖానాలో మేడ్చల్ జిల్లా పోలియో చుక్కల ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ పలు సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలానగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షాలినితో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.



వివేకానందనర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీలో పోలియో నివారణ మందు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్‌రావు



వివేకానందనగర్ వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖానాలో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎస్.వంశీరెడ్డి



ఆల్విన్‌కాలనీ దవాఖానాలో చుక్కల మందు వేస్తున్న మేడ్చల్ జిల్లా పోలియో చుక్కల ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ

హఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకిచ్చే భరోసా అని, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హఫీజ్‌పేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశ స్థాపనకు కృషి చేద్దామన్నారు.



చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న ఎమ్మెల్యే గాంధీ



చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్



చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

నయా ఉదారవాదంతో విలువలు ధ్వంసం

- సెంట్రల్ యునివర్సిటీ ప్రొఫెసర్ విజయ్

హైదరాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): నయా ఉదారవాద విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడంతో పాటు మానవీయ విలువలను, మానవ సంబంధాలను విధ్వంసం చేస్తున్నాయని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీ.విజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సంఘం సీనియర్ నాయకులు నాగటి నారాయణ మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం నిర్వహించిన స్మారక ఉపన్యాసంలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'నయా ఉదారవాద అభివృద్ధి, నిరంకుశ పాలనా దశకు సూక్ష్మ పునాదులు' అనే అంశంపై ప్రధాన వక్తగా ఆచార్య విజయ్ ఉపన్యసించారు. నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా మానవీయ విలువలు, సంబంధాలు ధ్వంసం అవుతున్నాయని, విద్యా విలువలు వ్యాపారీకరణ అవుతున్నాయని, సమష్టితత్వం పోయి వ్యక్తిగత స్వార్థం, వ్యక్తి వాదం పెరిగిందన్నారు. ప్రతి వ్యక్తి తన లాభం కోసం వ్యక్తిగత అభివృద్ధి కోసం ఎదుటివారిని శత్రువులుగా, పోటీదారులు భావిస్తున్నారని అందుకే సమ సమాజ నిర్మాణం జరగాలంటే ఈ వ్యవస్థను కూలదోయాల్సిన కర్తవ్యం సామాజిక స్పృహ ఉన్న అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నాగటి నారాయణ అట్టడుగు వర్గం నుంచి ఉపాధ్యాయ ఉద్యమంతో జాతీయ స్థాయికి ఎదిగిన తీరును గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు పి.మాణిక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్, నాగమణి, కె.రవికుమార్, శ్రీధర్, సింహాచలం, వెంకటప్ప తదితరులు పాల్గొని నారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు.



నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అతిథులు

ఘనంగా పాండురంగస్వామి పల్లకీ సేవ

కూకట్‌పల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పాండురంగ స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పాండురంగనాథుడి పల్లకి సేవలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాండురంగస్వామి భజనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని నిర్వహకులను అభినందించారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరాధ్యదైవంగా పేరుగాంచిన పాండురంగనాథ స్వామి వేడుకలు జరపడంపై హర్షం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని బస్తీలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు సమాచారం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. ఆదివారం ఉదయం దుబైగేట్ వైష్ణవి మాత టెంపుల్ సమీపంలో ఉన్న వైశ్యాబ్యాంక్ ఎంప్లాయీస్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. సొసైటీలో ఉన్న పార్కులో మౌలిక వసతులు లేవని, పార్కును అభివృద్ధి చేయాలని సొసైటీ సభ్యులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.



సొసైటీలో పర్యటిస్తున్న కార్పొరేటర్

రద్దీ ఎక్కువ.. బస్సులు తక్కువ

- భెల్ చౌరస్తాలో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- కనిపించని బస్ షెల్టర్లు
- చెట్ల కిందే పడిగాపులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- మండిపడుతున్న ప్రజలు



భెల్ చౌరస్తాలో సంగారెడ్డి వైపు వెళ్లే బస్సులు ఆగే బస్టాప్

ఖైల్‌కాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న టీజీఎస్‌ఆర్టీసీ ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమవుతుంది. ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తూ, కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది. శేరిలింగంపల్లి ప్రధాన చౌరస్తా బీహెచ్ఈఎల్ నుంచి వివిధ ప్రాంతాలకు, జిల్లాలకు ఆర్టీసీ బస్సులు వెళుతుంటాయి. ప్రతీ రోజు కనీసం ఏడు వేల మంది ఇక్కడి బస్‌స్టాండ్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. అంత ప్రాధాన్యత ఉన్న ఈ ప్రాతంలో రద్దీకి తగ్గట్టుగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగంపల్లి నుంచి సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్ వైపు వెళ్లేందుకు బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచే వెళుతుంటారు. ముఖ్యంగా పటాన్‌చెరు వరకు ప్రతీ రోజు వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు వెళుతుంటారు. అయితే రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేటు క్యాబ్‌లు, ఆటోలపైనే ఆధార పడాల్సి వస్తోంది. దీంతో వారి దోపిడీకి అంతం లేకుండా పోయింది. సమీపాన గచ్చిబౌలి, రామచంద్రాపురం, మియాపూర్ డిపోలు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సుల సంఖ్య నామమాత్రంగా ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది మంది తమ గమ్యస్థానాలకు చేరేందుకు బస్‌స్టాండ్‌లో గంటల కొద్దీ ఉంటున్నారు. ఆదాయ మార్గాలపై దృష్టిసారిస్తున్న ఆర్టీసీ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కనిపించని బస్ షెల్టర్లు..

లింగంపల్లి చౌరస్తాలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ సమయంలో బస్ షెల్టర్లను తొలగించి తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఎండకు, వానకు చెట్ల కిందే నిలబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో లింగంపల్లి నుంచి ఇతర జిల్లాలకు వెళ్లేందుకు బీహెచ్ఈఎల్ చౌరస్తాలో బస్ షెల్టర్లు ఉండేవి. రానురాను రోడ్ల విస్తరణ కోసం వాటిని తొలగిస్తూ, కొద్ది దూరంలో తిరిగి ఏర్పాటు చేసేవారు. కాగా ఫ్లైఓవర్ నిర్మాణం కోసం వాటిని పూర్తిగా తొలగించేశారు. తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీదర్, జహీరాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు లింగంపల్లికి వచ్చి, ఇక్కడి నుంచి చార్మినార్, నాంపల్లి, హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు ఎక్కుతారు. కాగా ఇక్కడ సైతం బస్సులు రాక, బస్ షెల్టర్ లేకపోవడంతో లింగంపల్లి చౌరస్తాలో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద బస్సుల కోసం వేచి చూస్తున్నారు.

దుర్గమ్మకు ఘనంగా కలశపూజ



పేట్‌బషీరాబాద్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని శ్రీ దుర్గా ఎస్టేట్స్‌లోని గుడిలోని దుర్గాదేవికి ఆదివారం అష్టోత్తర కలశ పూజ నిర్వహించారు. వేదపండితులు 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ పూజల్లో స్థానికులతో పాటు చుట్టు పక్కల కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



కర్నాకర్ (ఫైల్)

అడ్డగుట్ట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... అడ్డగుట్ట తుకారాంగేట్ పోలీస్టేషన్ ఎదురుగా జయప్రకాశ్‌నగర్‌కు చెందిన కర్నాకర్(59) ఆదివారం ఉదయం మహేంద్రాహిల్స్ నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తూ స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారువచ్చి అతడిని వైద్యం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



డివైడర్ మధ్యలో స్తంభానికి వేలాడుతున్న ఫ్లెక్సీ

డివైడర్ మధ్యలో ప్రమాదకరంగా ప్రచార బోర్డులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పై ఉన్న స్తంభాలకు కొందరు తమ తమ ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోకపోవడంతో పాటు స్తంభాలకు వాటిని బాగా బిగించి కట్టడం లేదు. దీంతో గాలి వీచినప్పుడు కింద పడిపోతున్నాయి. ఆదివారం ఉదయం కొన్ని ఫ్లెక్సీ బోర్డులు అటుగా వెళ్లే వాహనదారులకు తాకేలా కిందికి వేలాడుతున్నాయి. అనుమతులు లేకుండా ఇలా ప్రమాదకరంగా ఫెక్సీలను ఏర్పాటు చేసిన వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



నిన్న: రోడ్డుపై చెత్త కుప్పలు (ఫైల్)



నేడు: చెత్తను తొలగించిన దృశ్యం

చెత్త కుప్ప తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ నవోదయనగర్ ప్రధాన రహదారిలో గల ప్రసూననగర్‌లోని కూరగాయల దుకాణం వద్ద రోడ్డుపై కొన్ని రోజులుగా చెత్తకుప్ప ఉంది. పారిశుధ్య సిబ్బంది దానిని తొలగించకపోవడతో తీవ్ర దుర్వాసన వచ్చి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ఆదివారం 'రోడ్డుపై చెత్త కుప్పతో ఇబ్బందులు' అనే శీర్షికన వార్తా కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన ఉప కమిషనర్ నర్సింహ సిబ్బందిని అక్కడికి పంపించి చెత్త కుప్పను తొలగింపజేశారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

హాస్టల్ పెంట్‌హౌస్‌పై పేకాట.. ఏడుగురి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి లక్ష్మీ హాస్టల్ పెంట్‌హౌస్‌పై పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీసీపీ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు పర్యవేక్షణలో డీఐ కొండల్‌రావు, ఎస్సై రవీందర్‌రెడ్డి, పీసీలు కృష్ణ, నాగార్జునరెడ్డి, అజాం శనివారం రాత్రి 10 గంటల సమయంలో లక్ష్మీ హాస్టల్‌పై దాడి చేశారు. పేకాట ఆడుతున్నట్లు గుర్తించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.97,530, ఏడు ఫోన్లు, 52 కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారంతా ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే భద్రతా సిబ్బంది, వాచ్‌మెన్‌లు అని పోలీసులు పేర్కొన్నారు. గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పాండురంగస్వామి పల్లకీ సేవ



పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పాండురంగ స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పాండురంగనాథుడి పల్లకి సేవలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాండురంగస్వామి భజనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులను అభినందించారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరాధ్యదైవంగా పేరుగాంచిన పాండురంగనాథస్వామి వేడుకలు జరపడంపై హర్షం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

అభిమానులకు అండగా ఉంటా

● బీజేపీ నేత రాజేశ్వర్‌రావు



కుమార్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న రాజేశ్వర్‌రావు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా తన అభిమానులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని కూకట్‌పల్లికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఎస్.కుమార్ అనారోగ్యానికి గురికావడంతో ఆదివారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుమార్ కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. నాలుగు నెలలకు సరిపడా వైద్యం, మందులకు అయ్యే ఖర్చుకు ఆర్థిక సాయం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన

● పైలట్ ప్రాజెక్ట్‌గా కుత్బుల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభం

● తెలుగు, ఇంగ్లిష్, గణితంలో బోధన

● పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయంటున్న విద్యార్థులు



కంప్యూటర్ గదిలో విద్యార్థులు



కంప్యూటర్‌పై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరే విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సాంకేతి విద్యను అందిస్తోంది.

● ఈ విద్యా సంవత్సరం నుంచి ఒక ప్రాథమిక పాఠశాలకు 5 కంప్యూటర్లు చొప్పున ఏర్పాటు చేసి, ఇటీవల సరికొత్త ఒరవడి సృష్టిసున్న ఏఐ (కృత్రిమ మేధ) సహాయంతో విద్యార్థులకు పాఠాలు బోధించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఏఐలో బోధన ప్రారంభించారు. ఈ విద్యా బోధన వల్ల మెరుగైన అభ్యాస ఫలితాలు వస్తాయని, విద్యార్థుల్లో విశ్లేషాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణాలు ఘననీయంగా పెరుగుతాయని పలువురు విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

● ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో పిల్లలను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులు కంప్యూటర్‌ను అవలీలగా ఉపయోగిస్తూ, పోటా పోటీగా పాల్గొంటున్నారు. 3,4,5 తరగతులను ఒక్కొక్క బ్యాచ్‌గా విభజించి, తెలుగు ఇంగ్లిష్, గణితంపై అభ్యాసన సామర్థ్యాలపై 20 నిమిషాల పాటు ఏఐ సహాయంతో పాఠాలు చెప్తున్నారు. విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా? లేదా ? అనేది ఏఐ గుర్తిస్తోంది. అర్థం కాకుంటే సులువైన మార్గంలో మెరుగైన పద్ధతిలో బోధిస్తున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు.

● తెరపై చూస్తుండటం, హెడ్ ఫోన్స్ సహాయంతో వినడం వల్ల చెప్పిన పాఠం ఎక్కువ కాలం గుర్తించుకునే అవకాసం ఉంటుంది. క్లాస్‌లో వెనుక బడిన విద్యార్థులు చదవడం, రాయడం, గణితం సులభంగా చేయగలుగుతున్నారు. సాంప్రదాయ బోధన పద్ధతుల కంటే ఏఐ సహాయంతో నేర్చుకోవడం సులభంగా, మరితం సులభంగా, ఆకర్షణీయంగా ఉందని పలువురు విద్యార్థులు చెబుతున్నారు. క్లిష్టంగా ఉన్న లెక్కలను కూడా ఈజీగా అర్థం చేసుకోగలుగుతున్నామని చెప్పారు.



అడ్‌హాక్ కమిటీ సభ్యులు

భగత్‌సింగ్‌నగర్ అడ్‌హాక్ కమిటీ ఎంపిక

కుత్బుల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం అడ్‌హాక్ కమిటీని ఆదివారం ఎంపిక చేశారు. అఖిలపక్ష సభ్యులతో పాటు కాలనీ పెద్దలంతా కలిసి కాలనీ ఎన్నికలు జరిగే వరకు బీసు వెంకటేశం గౌడ్, కోడి ఆదిత్య, ఎల్లారెడ్డి, సుభాష్, బత్తిని శ్రీధర్‌గౌడ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, దేవయ్య, భూమయ్య, వెంకటేశం నేత, ఇస్మాయిల్, మూర్తి, రమణి, అంజనేయులు అడ్‌హాక్ కమిటీ మెంబర్లుగా ఉంటారని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో జి.శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, వరదరాజు, ప్రేమ్‌కుమార్, నరేష్, రాజిరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె

రోడ్డుపై ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెతో అవస్థలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్ రామాలయం వెనకాల అప్పటి అవసరార్థం దిమ్మె నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ అవసరం లేకపోవడంతో మరో చోటుకు తరలించారు. అయితే దిమ్మెను తొలగించకపోవడంతో ఇరుకుగా ఉన్న రోడ్డులో వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దిమ్మెను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



చిన్నారికి పోలియో నివారణ మందు వేస్తున్న దుండిగల్ మున్సిపల్‌కమిషనర్ వెంకటేశ్వరనాయక్



కుత్బుల్లాపూర్‌లో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

చుక్కల మందు వేయిద్దాం.. పోలియోను తరిమికొడదాం..

● పల్స్‌పోలియా కార్యక్రమానికి విశేష స్పందన

● చిన్నారులకు చుక్కల మందు వేయించిన తల్లిదండ్రులు



చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి



గాంధీనగర్‌లో చుక్కల మందు వేస్తున్న డాక్టర్ జ్యోతి

దుండిగల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు పోలియో బారిన పడకుండా వారి బంగారు భవిష్యత్ కోసం తల్లిదండ్రులందరూ తప్పని సరిగా తమ పిల్లలకు పోలియో చుక్కల మందు వేయించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు. దుండిగల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఆయన ఓ చిన్నారికి పోలియో నివారణ చుక్కల మందు వేసి పల్స్ పోలియో కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసి 19 సెంటర్లలో సాయంత్రం వరకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అదే విధంగా ఈనెల 15వ తేదీ వరకు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల వయస్సులోపు వారికి తల్లిదండ్రులు రెండు పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వర్ణలత, ఆసుపత్రి ఇన్‌చార్జి ఫిరాజ్, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్‌లో ..

గాజులరామరం డివిజన్ కైసర్‌నగర్ డబుల్ బెడ్ రూమ్ సొసైటీలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో శిబిరంలో కుత్బులా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆస్పత్రి సిబ్బందితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. పోలియో వ్యాధికి వ్యాక్సినేషన్ తప్ప మరొక పరిష్కారం లేదని, పిల్లల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించకుండా తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.

జీడిమెట్లలో...

జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఓ చిన్నారికి పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తల్లిదండ్రులు భారీగా తరలివచ్చి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.

రంగారెడ్డినగర్ డివిజన్‌లో..

డివిజన్‌లోని గాంధీనగర్ ఠాగూర్ హైస్కూల్లో చిన్నారులకు డాక్టర్ జ్యోతి పోలియో చుక్కలను వేశారు. హెల్త్ అసిస్టెంట్ జగదీశ్వరి, పాఠశాల కరస్పాండెంట్ సాయికుమార్, యువజన సంఘ నాయకులు లక్ష్మీనాథ్, నవీన్ పాల్గొన్నారు.



దుండిగల్ గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కల మందును వేస్తున్న మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి తదితరులు.



సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో బాలుడికి పోలియో నివారణ డ్రాప్స్ వేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు



కార్యక్రమాన్ని ప్రారంభించి సంతకాలు సేకరిస్తున్న హన్మంత్‌రెడ్డి తదితరు

ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

● కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : ఓటు చోరీకి వ్యతిరేకంగా నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లిలోని 1వ డివిజన్‌లో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల్లో పారదర్శకతను నెలకొల్పడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీని అరికట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.

సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దుండిగల్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పేదలు అనారోగ్యం బారిన పడితే ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని ఆర్థిక సహాయం పొంది వైద్యం చేయించుకోవాలని కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లి వినాయక నగర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ నబీ రసూల్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన ఆయన చికిత్స చేయించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో తనకు సహాయం చేయాలని హన్మంత్‌రెడ్డిని సంప్రదించాడు. దీంతో మంత్రి డి.శ్రీధర్‌బాబు సిఫార్సుతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించగా, రసూల్ శస్త్ర చికిత్స నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బహదూర్‌పల్లి కాంగ్రెస్ నాయుకుల ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసగారి శ్రీనివాస్, నాయకుడు సంజీవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాహుల్, సలీమ్ ఉన్నారు.

కొంపల్లిలో రెచ్చిపోయిన దొంగలు

● మూడిళ్ల తాళాలు పగులగొట్టి చోరీకి యత్నం

● రెండిళ్లలో ఏమీ దొరక్కపోగా, మూడో ఇంట్లో కేజీ వెండి, రూ.12 వేలు అపహరణ



సీసీటీవీలో నమోదైన ఒక దొంగ కదలికలు


పేట్‌బషీరాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి కొంపల్లి దేవేందర్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేసిన దొంగలు తాళాలు పగులగొట్టి మూడిళ్లలో చొరబడ్డారు. రెండిళ్లలో ఏమీ దొరక్కపోగా, మూడవ ఇంట్లో కేజీ వెండి, 12 వేల నగదును అపరిహరించుకెళ్లారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దేవేందర్‌నగర్‌లోని హన్మంతు భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గల కార్యాలయం తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డ దొంగలకు అక్కడ ఏమీ దొరకలేదు. దీంతో పక్కనే ఉన్న మరో ఇంటి తాళం పగలగొట్టారు, అక్కడా ఏమీ దొరకలేదు. దాంతో మూడో ఇంటిని టార్గెట్ చేసిన దొంగలకు అక్కడ కేజీ వెండి, 12 వేల రూపాయల నగదు కనిపించడంతో వాటిని తీసుకొని పరారయ్యారు. కాగా, మూడవ ఇంటి యజమాని ఆనందరావు శుక్రవారం ఉదయం తాడేపల్లి గూడెంలో జరిగిన బంధువుల అంత్యక్రియలకు వెళ్లగా, రాత్రి 10 గంటల వరకు ఇంట్లోనే ఉన్న ఆయన ఇద్దరు పిల్లలు పడుకోవడానికి కొంపల్లిలోనే ఉన్న చుట్టాల ఇంటికి వెళ్లారు. ఉదయం వారు ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉంది. దీంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. బాధితుల ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఇందిరానగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న బెల్టుషాపుపై పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న రవీందర్‌గౌడ్ (50) ఇంట్లో సోదాలు నిర్వహించి 3.6 లీటర్ల మద్యం, రూ.3,500 నగదు, స్కానర్‌ను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశారు. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ క్లస్టర్ ఏర్పాటుకు పునాది

బాలానగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ కోసం తలపెట్టిన క్లస్టర్ ఏర్పాటుకు పునాది పడిందని గీతానగర్, నవజీవన్ నగర్ మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేసన్ అధ్యక్షుడు కే.ఉపేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్‌లో 200 మంది సభ్యులు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. అసోసియేషన్ తరుపున మేడ్చెల్ రావల్‌కోల్ గ్రామంలోని 44 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం ఎంఎస్‌ఎంఈ సీడీపీ(క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) స్కీం ద్వారా సెంట్రల్ నుంచి రూ.7 కోట్లు, స్టేట్ నుంచి రూ.2.5 కోట్లు, అసోసియేషన్ నుంచి రూ.50 లక్షలు టీజీఐఐసీలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. టీజీఐఐసీ ద్వారా టెంటర్లు వేసి పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. అందులో భాగంగా భాగంగా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను పూర్తి చేసి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రి మల్లా రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ క్లస్టర్ ఏర్పాటుపై ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంతృప్తిని వ్యక్తం చేసి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.



అగ్నిప్రమాదం జరిగిన షాపును పరిశీలిస్తున్న పోలీసులు

ఎలక్ట్రికల్ దుకాణంలో అగ్నిప్రమాదం

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రికల్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగి షాపులోని సామగ్రి కాలిపోయింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో సురేందర్ ఎలక్ట్రికల్ దుకాణం ఉంది. ఇళ్లు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ సామగ్రిని ఇక్కడ విక్రయిస్తారు. రోజూ మాదిరిగానే శనివారం రాత్రి యజమాని షాపును బంద్ చేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం దుకాణం నుంచి పొగ రావడం గమనించిన స్థానికులు అతడికి, పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మంటలను ఆర్పివేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలంటుకొని ఉంటాయని పోలీసు భావిస్తున్నారు. కాగా, షాపులో నిల్వ ఉంచిన ఎలక్ట్రికల్ సామగ్రి, వైర్లు కాలిపోయాయని బాధితుడు తెలిపారు.